

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

03 సెప్టెంబర్ 2025 పేజీలు : 08




- పంచలు తడుపుకొన్న ప్రజాప్రతినిధులు
- పోలీసింగ్‌కు అసలైన నిర్వచనం చెప్పిన ఎస్పీలు
- ప్రస్తుతం పోస్టింగ్ కావాలి.. ఉద్యోగంలో రిస్కులు ఉండకూడదు !

# గర్జించిన పోలీస్ సింహాలు

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

జిల్లాలో ముగ్గురు ఎస్పీలు మూడు సింహాలై గర్జించారు. జిల్లా ప్రజలు హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయారు. వీరి హయాంలో పోలీసింగ్‌కు ప్రజా ప్రతినిధులు పంచలు తడుపుకొన్న సందర్భాలున్నాయి. అక్రమార్కుల భరతం పట్టారు. జర్నలిస్టులను సైతం వదలని వదలని వీరు పోలీసింగ్‌కు అసలైన అర్ధం చెప్పారు. జిల్లాలో ఎస్పీగా పనిచేసిన జస్పాల్ సింగ్ అంటే ఇప్పటితరం అయనను చూసి ఉండరు. ఆయనను చూడక పోయినా ఆయన పేరు మాత్రం కొన్ని తరాలకు గుర్తుండి పోయేలా చేసింది. ఇప్పటి కన్నా అప్పట్లో కాపాడిపాలెం, చాకలి వీధి, రామ లింగాపురం రౌడీలు యొక్క ప్రభావం ఎక్కువుగా ఉండేది. రౌడీ మూకల అగదాలను జస్పాల్ సింగ్ అణిచివేశారని, వారికి మద్దతు ఇచ్చే ప్రజా ప్రతినిధులను సైతం వణికిచ్చారని అప్పటి జ్ఞాపకాలను చూసిన పెద్దలు నెమరు వేసుకుంటుంటారు. తరువాత కాలంలో జిల్లా ఎస్పీగా వచ్చిన కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఏకంగా ఎంకౌంటర్లు జరపడంతో రౌడీమూక

-మిగతా 2లో

## దివంగత నేత వైఎస్ఆర్ వర్ధంతి

- నివాళులర్పించిన వైసీపీ నేతలు




వివరాలు 2లో

## కలెక్టర్ గారూ..
## అనుమతి లేని కట్టడాలపై స్పందించాలి

- సత్య 63వ బ్రాంచ్‌పై పలువురు ఆరోపణలు
- భవన యజమానిపై సీబీఐ దర్యాప్తు జరపాలి

కావలి, మేజర్‌న్యూస్ :



కావలి పట్టణంలో రోజురోజుకీ అనధికారిక అక్రమ కట్టడాలు పుట్టపుడుగుల్లా వెలుస్తున్నాయని.. కావలి మున్సిపాలిటీ ఒక అదృశ్య హస్తం వెనుక పని చేస్తుందనడంలో సందేహమే లేదంటూ.. ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కావలి పట్టణంలో నమస్కార్ హోటల్ ఎదురుగా ఇటీవల కాలంలో ఏర్పాటు చేసిన సత్య 63వ బ్రాంచ్ దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతేకాకుండా స్థానిక ఉషా నర్సింగ్ హోమ్ సందులో కూడా నిర్వహిస్తున్న బహుళ అంతస్తు కూడా నిదర్శనమే అని చెప్పవచ్చు. మున్సిపల్ స్థలంలో కనీస అనుమతులు కూడా తీసుకోకుండా ఈ భవన యజమాని ఇష్టానుసారంగా కట్టడాలు నిర్మించి లక్షల్లో బాడుగలు అర్జిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అధికారులకు లక్షల్లో మేము లంచాలు ఇచ్చామని, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని, అన్ని అనుమతులు ఉన్నాయని,

-మిగతా 2లో



డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన అనంతరం వైఎస్ రాజా రెడ్డి, షర్మిలా రెడ్డిలను నెల్లూరు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. – నెల్లూరు, మేజర్‌న్యూస్ :



## మేయర్‌కు పదవీ గండం



నవంబర్ చివరివారంలోనే సిద్ధంగా ఉండాలని టిడిపి ముఖ్య నేతల నిర్ణయం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగర మేయర్ పొట్లూరి స్రవంతికి పదవీ గండం ఏర్పడింది. నవంబర్ నాటికి నగర కార్పొరేషన్ పాలక వర్గానికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో

-మిగతా 2లో

## పన్నులు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించండి

మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత - కమిషనర్ వైఓ నందన్



వివరాలు 8లో

మంత్రి పి.నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిల నేతృత్వంలో నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణ కోసం అవసరమైన నిధులను పన్నుల ద్వారా మాత్రమే సమీకరించగలమని, ప్రజలందరూ తమకు సంబంధించిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములుగా సహకరించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు.

# దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల వైయస్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి పరిపాలన చెరగని ముద్ర అని, నెల్లూరు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత రాజశేఖర్ రెడ్డిదని కొనియాడారు. నెల్లూరు, సంఘం బ్యారేజీల నిర్మాణం, కృష్ణపట్నం పోర్ట్ ఏర్పాటు రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగానే సాకారం అయిందన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం కార్యక్రమాలతో పాటు పారిశ్రామికంగా అనేక సెజ్‌లు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుంచారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి వారసునిగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజశేఖర్ రెడ్డి కంటే మెరుగ్గా సంక్షేమ, అభివృద్ధి పాలనను గత ఐదేళ్లలో ప్రజలకు అందించారని తెలిపారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తన పరిపాలనతో భారతదేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డిని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఉపాధి ఈ నాలుగు రంగాల్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికారని తెలిపారు. విద్య విషయానికొస్తే.. బీసీ, ఈ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అన్ని కులాల వారికి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేసి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు తోడ్పాటు అందించారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు అమలు చేసే దిశలో ఉన్నాయన్నారు. రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత చికిత్సలు పొందుతున్నారని, 108 సేవలను తీసుకువచ్చి ప్రమాద సమయంలో గాయపడ్డ వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, 104 ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డిదని కొనియాడారు. వ్యవసాయానికి సంబంధించి రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ మీద చంద్రబాబు నాయుడు ఆ కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికొస్తాయని హేళనగా మాట్లాడితే ఆయన వ్యాఖ్యలను తిప్పి కొట్టి చంద్రబాబు కళ్ళు తెరిపించేలా ప్రజలకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డిదేనన్నారు. 2 రూపాయలకు కిలో బియ్యం, అలాగే యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక సెజ్‌లు శ్రీ సిటీ, కృష్ణపట్నం సెజ్ తీసుకువచ్చి అనేకమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పాలనను గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ద్వారా అందించారని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనను చీకటి పాలనగా ప్రజల అసహ్యించుకుంటున్నారని, ఈ చీకటి పాలన చూసిన తర్వాతే రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పాలన విలువను ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు నాయకత్వంలో

# పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను

- డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు
- 50 లక్షలతో గుడిపల్లి కాలువలో పూడిక తీత, ప్రొటక్షన్ వాల్ నిర్మాణాన్ని చేపడతాం
- చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాను
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియ చేసారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 11 వార్డులో పర్యటించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నిత్యం ప్రజలలో వుంటూ ప్రజాసేవ చేయడానికే రాజాకేయాల లోనికి వచ్చానన్నారు. 50 లక్షల వ్యయంతో దుర్గంధ మయంగా మారిన గుడిపల్లి కాలువలో పూడిక తీయడంతో పాటు ప్రొటక్షన్ వాల్ నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుడుతానన్నారు. గుడిపల్లి కాలువ కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. మున్సిపల్, కమీషనర్ మరియు ఛైర్ పర్సన్లతో చర్చించి గుడిపల్లి కాలవ ప్రక్షాళన పనులు ప్రారంభిస్తానన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కూటమి పార్టీల నేతల సమక్షంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. చంద్రబాబు నాయుడు ఇస్తున్న ప్రోత్సాహం కారణంగానే తాను రాజకీయాలలో రాణిస్తున్నట్టు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం సంతోషంగా వుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి మౌలిక వసతులు కల్పించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ రాచూరి సత్యం, టిడిపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టిడిపి బుచ్చి మండల గౌరవాధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎంవి శేషయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు, మహేంద్ర లతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు, టిడిపి యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.



## గర్జించిన.. పోలీస్ సింహాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా వదిలి పారిపోయిన సంఘటనలు జరిగాయి. రౌడీయిజంకు పేరున్న ఒక నాయకుడిని స్వయంగా ఎస్పీనే రంగంలోకి దిగి జిల్లాలో స్టేషన్‌లను తిప్పుతూ ఎన్‌కౌంటర్‌కు ప్రయత్నాలు జరుగుతుండగా, ఆ పార్టీ నాయకులు ప్యాంట్లు తడుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడేవారు. తరువాత కాలంలో జిల్లా ఎస్పీగా విచ్చేసిన సెంతిల్ కుమార్ అక్రమార్కుల భరతం పట్టారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో ఉన్న ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్‌ల పేర్లను ప్రభుత్వానికి ఆయా పత్రికల యాజమాన్యాలకు పంపి తనదైన శైలిలో జిల్లాలో పోలీసింగ్ నిర్వహించడం సంచలనంగా మారింది.

ఇటువంటి పోలీస్ అధికారులు పనిచేసిన జిల్లాలో ప్రస్తుత పోలీస్ వ్యవస్థ పనితీరుపై ప్రజల్లో అసహనం నెలకొంది. రౌడీలు విచ్చలవిడిగా దందాలు, ల్యాండ్ మాఫియాతో పాటు నెల్లూరులో వరుస హత్యలు జరగడంతో నేరాలు కట్టడి చేయడంలో వైఫల్యం చెందారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరస్తుల కదలికలపై నిఘా వైఫల్యం చెందారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. పటిష్టంగా ఉండాల్సిన పోలీస్ శాఖ బలహీన పడటం ఆందోళన కలిగిస్తుంది. సీఎం చంద్రబాబు నాయుడు లా అండ్ ఆర్డర్‌లో రాజీ పడమని చెపుతున్నా.. ఎస్పీలు రాజకీయాలు ఒత్తిళ్ళు కారణంగా మాకు ఎందుకులే అని పోలీసింగ్ తూతూ.. మంత్రంగా విధి నిర్వహణ సాగిస్తుండటంతో సిన్సియర్ అధికారులు సైతం సైలెంట్‌గా ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం నెల్లూరు జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి నేరాలు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## కలెక్టర్ గారూ..

## అనుమతి లేని కట్టడాలపై స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)



ఏమైనా చేసుకోండి.. అనే మాటలు వినిపిస్తుండడం వింత ధోరణికి దారితీస్తుంది. సత్య 63వ బ్రాంచ్ కనీసం లోపల ఏదైనా అగ్నిమాపక ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి ? జవాబుదారీ తనం ఎవరు తీసుకుంటారు ! కనీసం ఫైర్ భద్రత ఏర్పాట్లు లేకపోయినప్పటికీ ఉన్నతాధికారులు ఈ భవనానికి అనుమతులు ఎలా ఇచ్చారు.. దీనిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, లేకపోతే కావలిలో కొంత మంది వినియోగదారులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. అదే చిన్న బడ్డీ అంగడి పెట్టుకుంటే మున్సిపల్ స్థలంలో ఉన్నతాధికారులు వారిని ఏవిధంగా ఇబ్బందులు పెడతారో అందరికీ తెలిసిన విషయమే. అనుమతులు లేని బహుళ అంతస్తులపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు. వీరి వెనుక రాజకీయ అదృశ్య శక్తి పని చేస్తుందా.. లేకపోతే వారికి అక్రమార్కులతో సంబంధాలు ఉన్నాయా.. అనే విషయంపై ఆరా తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి పట్టణ ప్రజలు, ప్రతిపక్షాలు కోరుతున్నారు.

## మేయర్‌కు పదవీ గండం

(మొదటి పేజీ తరువాయి)

నగర మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు టీడీపీ ముఖ్య నేతలు నిర్ణయం తీసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నగర మేయర్ పోట్లూరు స్రవంతి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. మంగళవారం నగర మేయర్ పొట్లూరి స్రవంతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకట్‌రెడ్డితో సమావేశం కావడంతో ఇంటలిజెన్స్ వర్గాలు ఈ అంశాన్ని పైస్థాయికి తీసుకువెళ్లారు. వైసీపీ ముఖ్య నేతలతో నగర మేయర్ స్రవంతి భేటీ కావడం.. ఈ అంశం టిడిపి రాష్ట్ర పెద్దల వరకు వెళ్లడంతో నేరుగా వారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణతో మాట్లాడినట్లు సమాచారం. అవిశ్వాసం ఎందుకు పెట్టడం లేదని, వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలు సూచించారు. నెల్లూరు నగర కార్పొరేషన్‌లో మొత్తం 54 మంది సంఖ్యాబలం ఉండగా, తెలుగుదేశం పార్టీకి సార్వత్రిక ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో నవంబర్ చివరివారం లేదా డిసెంబర్లో అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వనున్నారు.

# ప్రజల మనసులను చిరస్థాయిగా వైయస్సార్..

## వైసీపీ మండలం కన్వీనర్ ఇస్కా మదన్మోహన్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన పడిన తపన ఈరోజుకీ ప్రజలలో మనస్సులలో చిరస్థాయిగా నిలిచారని మండల వైసీపీ కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జలదంకిలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు పాటుబడుతున్నారని, 2029లో జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకుందామని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురే శేషారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వైయస్సార్ పాలన ప్రజా రంజాకమన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలు ప్రవేశపెట్టి వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తిప్పా రెడ్డి ఇందిరమ్మ, సురే శేషా రెడ్డి, మధురెడ్డి, వాకా శ్రీనువాసులురెడ్డి, నెలపాటి మహీంద్రా, రాఘవేంద్ర, పేతురు, దండా అనిల్, కమతం సుబ్బారావు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్కా గృహాలలో కేంద్ర నిధులు దుర్వినియోగంపై

# ఫిర్యాదులన్నీ సీఎంఓలో ఆగిపోతున్నాయి..



## సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేని కోరిన బీజేపీ నేత మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హౌస్ ఫర్ ఆల్‌కు కేంద్ర నిధులు 19వేల కోట్లు రూపాయలును హౌసింగ్ కార్పొరేషన్ వినియోగించింది. 3.47.226 గృహాలను కాంట్రాక్టర్లుకు నిర్మాణాల బాధ్యత అప్పగించారు. 99వేల గృహాలు పూర్తి చేసినట్లు ఫైనల్ బిల్లులు చెల్లించారు. అందులో 98వేల గృహాలు అసంపూర్ణ నిర్మాణాలు.. పేదలు నివసించేందుకు వీలుకాదు అలాగే 91,555 గృహాలు బేస్మెంట్ లెవెల్‌లో ఆపేశారు ఇందులో 80వేల గృహాలకు స్టీలు సిమెంట్ ఇచ్చారు. కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకొని నిర్మాణాలు ఆపేశారు. బెన్ఫిషర్స్ అడగకపోయినా 200కోట్లు అడ్వాన్స్ పేమెంట్లు ఇచ్చేశారు. ఆ డబ్బులు పొందినవారు నిర్మాణాలు చేపట్టడం లేదు. కేంద్ర నిధుల దుర్వినియోగంపై విచారణ జరుపమని ముఖ్యమంత్రికి మూడు పర్యాయాలు ఫిర్యాదులు చేసాము. ఆ ఫిర్యాదులు విచారణకు రాకుండా ఎవరో అడ్డుకుంటున్నారు. హౌసింగ్‌పై మీకు సంపూర్ణ అవగాహన ఉన్నందున ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ పేటలోని దర్గాలో ప్రత్యేకపూజలు ప్రార్థనలు నిర్వహించారు. అలాగే సాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో 55 కేజీల కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు సంబరాలను జనసేన నాయకులు కార్యకర్తలునిర్వహించారు. ఈ సందర్భంగా మండల జనసేన సీనియర్ నాయకుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి 25 యూనిట్లు రక్తం సేకరించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి స్థానిక ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జనసేనపార్టీ ఏఎస్ పేట మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాష జన సైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ అభిమానులు ఎం.సురేష్ షేక్ నజీర్ అహ్మద్, షేక్ షరీఫ్, షేక్ అప్రూవది, షేక్ సుభాని, వెంగబాబు, రసూల్ సర్దార్, భద్రయ్య, షేక్ మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు స్థానికులు జనసేన కార్యకర్తలతో కలసి రక్తదానం చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ పట్ల అభిమానులు చూపుతున్న ఆరాధన, సమాజ సేవ పట్ల చూపిన నిబద్ధత ఈ వేడుకల ద్వారా మరోసారి స్పష్టమైందని పేర్కొన్నారు.

# డెంటల్ ట్రీట్మెంట్‌పై 50శాతం రాయితీ : డాక్టర్ దివ్యారెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ జి.కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు డెంటల్ అన్ని రకాల ట్రీట్మెంట్ 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు డాక్టర్ దివ్యారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉచిత ఉచిత కన్సల్టేషన్, ఉచిత ఓపిజి, ఉచిత డెంటల్ ఎక్సరే, రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఇవ్వబడుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు ఉచిత విహెచ్ఎస్ సదుపాయం కూడా కలదు అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాల గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకుని వస్తే వారికి 50శాతం రాయితీ ఉంటుందన్నారు. ఈ అవకాశం 3వ తేది నుండి 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలోని వెలుపాడు ధర్మవరం బాడిగుడిపాడు వద్ద రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను వైసీపీ మండల కన్వీనర్ వెలినేని మహేష్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం ఏర్పాటు జరిగిందన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదవాడికి ఇబ్బందులు పడకుండా ఉండాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆత్మకూరు గిరినాయుడు ఎల్.వి ప్రసాద్ బొడ్డు భాస్కర్‌రెడ్డి వట్టికాళ్ల రవి పందిళ్ళవెంకట రమణయ్య వైసీపీ నాయకులు బత్తల జయరామయ్య చలమల శ్రీనివాసులు రెడ్డి భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మద్దెలదయాకరు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరాగా ఉత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేటలోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ స్వాములు వారి ధర్మపత్ని శ్రీ హబీబా ఖాతూన్ అమ్మజాన్ దొరసానమ్మల, 252వ ఉరుసు గంధ మహెూత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి చిరాగా (దీపాలంకరణ) ఉత్సవం ఘనంగా నిర్వహించారు. వక్ఫ్ బోర్డు దర్గా ఈఓ షేక్ మహమ్మద్ హుస్సేన్, పర్యవేక్షణలో దర్గా సజ్జాదా నషీన్, ఎస్‌జివెన్ హఫీజ్ పాషా, చిరాగా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా తూర్పు వైపున దీపాలను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు సలాములు గావించారు. అలాగే దర్గా ప్రాంగణంలోని కోనేరు చుట్టూ దర్గా ఈవో పర్యవేక్షణలో దీపాలను వెలిగించారు. అనంతరం భక్తులు దర్గా చుట్టూ దీపాలను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఆర్టీసీ డీఎం నియామకం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రజారవాణా సంస్థ డిపో ఇన్చార్జి మేనేజర్ రమేష్ కు మార్ ను నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు అసిస్టెంట్ మేనేజర్ నాగభూషణం మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని ప్రజారవాణా సంస్థ కార్యాలయంలో మెకానికల్ విభాగంలో ఏఈగా పని చేస్తూ ఇక్కడికి ఇన్‌చార్జ్ డీఎంగా నియమించారని, త్వరలో బాధ్యతలు చేపడతారన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బిజీ వేముల పిచ్చిరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ అల్లం పాటిసుధాకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం నాయకులు యద్దల శ్రీనివాసులు రెడ్డి మండల ఐటీ భాగం నాయకులు బట్ రెడ్డి నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : జనసేన మండల అధ్యక్షుడు అనిల్

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని అందుచేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పొదలకూరులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు జనసేన మండల అధ్యక్షుడు దాసినేటి అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు పాపిశెట్టి విష్ణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొదలకూరు సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరిండెంట్ ప్రసాద్ పర్యవేక్షణలో నెల్లూరు రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాన శిబిరంలో జనసైనికులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని 42 మంది యువకులు రక్తదానం చేశారని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న జనసైనికులకు వారు



అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తమ అభిమాన నాయకుడు ఆశయాలను భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్తామని, ఆయన చూపిన మార్గంలోనే నడుస్తూ జనసేన బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నవీన్, పవన్, చాణుక్య, విజయ్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రెడ్‌క్రాస్ సభ్యులు, జన సైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను పొదలకూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన సర్వేపల్లి నాయకులు నారదాసు రవి ఆధ్వర్యంలో ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం రామ్‌నగర్ గేట్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, జనసైనికులకు పంచి పెట్టారు. అనంతరం తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ బస్టాండ్‌లో ఉన్న పవన్ కళ్యాణ్ భారీ కటౌట్‌కు పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్వేపల్లి జనసేన ఇంచార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. తమ అభిమాన నాయకుడు, పోరాటయోధుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. డీజేలు లాంటివి పెట్టి ధనం వృధా చేయకుండా వృద్ధాశ్రమంలో వృద్ధులకు తమ వంతుగా ఒకరోజు చేయూతనందించడం సంతోషం కలిగించిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన సర్వేపల్లి జనసేన నాయకులు నారదాసు రవి, మనోజ్, ప్రసాద్‌లను అభినందించారు. అదేవిధంగా జనసైనికులు పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి మరింతగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తమ అభిమాన నాయకుడు, డిప్యూటీ సీఎం మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయంగా మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలను మంగళవారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపాడులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండల పరిధిలోని చిలకపాడు చినమాసునూరు కృష్ణాపురం తదితర గ్రామాల్లోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను గుర్తు చేశారు. తండ్రి బాటలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా తండ్రికి మించి తనయుడుగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం చేసేటటువంటి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కన్వీనర్లు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, బొర్రా వెంకట సుబ్బారెడ్డి, ఉమ్మడి జిల్లా యాక్టివిస్ట్ సెక్రటరీ చిట్టెం శ్రీనివాసులు, వైసీపీ నాయకులు గోపవరం కాశిరెడ్డి, నారాయణస్వామి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుళికలు తిని 30నాటు కోళ్లు మృతి.. బాధితులకు 50వేల నష్టం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిన్నమాచనూరు పంచాయతీ కదిరినేనిపల్లిలో మంగళవారం గుళికలు తిని 30కోళ్లు మృతి చెందాయి. దీంతో బాధితులు 50వేల రూపాయల నష్టం చవిచూడాల్సి వచ్చింది. బాధితుల వివరాల మేరకు.. గ్రామంలో మద్యం బెల్ట్ షాపు పక్కన ఖాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తులు గుళికలను వేయడంతో అటువైపుగా వెళ్లిన కోళ్లు వాటిని తిని మృతి చెందినట్లు తెలుపుతున్నారు. మద్యం సేవించి ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఈ పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు. అందువలన గుర్తు తెలియని వ్యక్తులను సంబంధిత అధికారులు గుర్తించి తమకు న్యాయం చేయడంతోపాటు గ్రామంలోని బెల్ట్ షాపును కూడా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సౌత్‌మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పి.రవీంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అందరికి పోషకాహారం, స్థానికంగా లభించే పోషకమైన ఆహార పదార్థాల గురించి, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్రొవ్వులు, ఖనిజ లవణాలు సరైన మోతాదులో తీసుకోవడం వలన ఆరోగ్యంగా వ్యాధి నిరోధక శక్తితో ఉండగలరని గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అలాగే అనీమియా ముక్తాభారత్ కార్యక్రమంలో భాగంగా ఐరన్ పోలిక్ యాసిడ్ ద్రావణం, మాత్రలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇవ్వవలెనని తెలియజేశారు. ఈ ఆశా యాప్‌లో అన్ని పారామీటర్స్ సక్రమంగా నమోదు చేయవలెనని సూచించారు. ఆర్‌సిహెచ్‌కి సంబంధించి పారామీటర్‌లను సక్రమంగా నమోదు చేయవలెనని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టేపాటి. అశోక్, హెల్త్ సూపర్వైజర్ షైక్ రసూల్ బీ, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి గ్రామంలో మంగళవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు రైతుసేవా కేంద్రాల్లో యూరియా, ఇతరత్రా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. యూరియా కొరత రైతులను తీవ్రంగా వేదిస్తుందన్నారు. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే ప్రభుత్వం వారి సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. వ్యవసాయ పనులు వదులుకుని యూరియా కోసం రైతులు ప్రదక్షణలు చేసినా ప్రయోజనం లేదన్నారు. అవసరమైన ఎరువులు అందుబాటులో లేక, పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు వ్యవసాయాన్ని వదులుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. యూరియా కొరతతో జిల్లా వ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నెల్లూరులో వీధి వీధినా సూవా కార్యక్రమాలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గం వ్యాప్తంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం వాడ వాడలా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు 53వ డివిజన్‌లో డివిజన్ ఇన్‌చార్జ్ వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా వైఎస్‌ఆర్సిపి నేతలతో కలిసి సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేదలకు అన్నదానం నిర్వహించారు.

# ఘనంగా వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు బస్టాండ్ సెంటర్‌లో దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాంనగర్ గేట్ సెంటర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బ్రెడ్లు, పండ్లుపంపిణి చేశారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేస్తూ మహానేత మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెద్దమల్లు రమణారెడ్డి, మండల వైయస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మరణం లేని వ్యక్తి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అదేవిధంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక విద్య, వైద్యం, సేద్యం తదితర రంగాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధతో పరిపాలించిన మొట్టమొదటి యోధుడిని వైఎస్ రాజశేఖర్ రెడ్డిలో చుశామన్నారు. నేడు ఆయన భౌతికంగా లేకపోవచ్చు కానీ భూమి, ఆకాశం ఉన్నంత వరకు ఈ భగీరధుని రూపం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరెడ్డి రమణా రెడ్డి, గౌస్ బాషా, కేతు రామిరెడ్డి, వార్డు మెంబెర్ షేక్ అంజాద్, గంగవరపు. వేణు గోపాల్ రెడ్డి, దాదిబత్తిన భాస్కర్‌రెడ్డి, హేమంత్ కుమార్, పముజుల. శంకరయ్య, జనార్దన్, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యే లా ప్రణాళికలు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 17వ డివిజన్ పార్థసారధి నగర్ ప్రాంతంలో పర్యటించారు. డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరా సమస్యను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా వెంటనే ప్రణాళికలను రూపొందించి పనులను ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక వెంగళరావు నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నివాస స్థలానికి సంబంధించి మార్గాన్ని నిర్దేశించాలని విజ్ఞప్తి చేసిన అర్జీదారులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయంలోగా సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా సైదాపురం మండల వైఎస్ ఆర్సిపి నాయకుడు మన్నారపు రవికుమార్ యాదవ్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజా నాయకుడు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అపర భగీరథుడు మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా సైదాపురం మండలంలోని అన్ని గ్రామాలలో.. ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ప్రపంచం గర్వించదగ్గ మహానేత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా గతం వర్తమానం భవిష్యత్తు ఈ మూడింటిలో ఎవరికి సాధ్యం కాని రీతిలో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ గొప్ప పాలన అందించిన మహానుభావుడు అని మండల వైఎస్సార్సీపీ నాయకుడు మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## ఆషాడే సందర్భంగా ఆశాలకు శిక్షణ కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ జనార్దన్ ఆధ్వర్యంలో ఆషాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ.. ఆషా కార్యకర్తలకు ఎజెండా వివరించారు. ప్రతి ఆషా గర్భవంతులుని జాగర్తగా నెల నెల చెకప్స్ చేయించాలని వారికీ పోషణ గురించి వివరించాలని తప్పనిసరిగా వాక్సిన్స్ వేయించాలని ఎప్పటికి అప్పుడు గర్భవతులని పర్యవేక్షిస్తూ ఉండాలని ఎవరైనా గర్భవతుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకోబడతాయని నెలలు నిండిన గర్భవతులని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పురుడు పోసుకునే విధంగా వారిని అన్ని విధాల ప్రోత్సహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే పురుడు విధంగా చూడాలని ఆశాలకు డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాపూరు సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ జే.వెంకటేశ్వ రావు, హెచ్‌వీ జే.పద్మ, వైద్య సిబంది పాల్గొన్నారు.

## దివంగత నేత వైయస్సార్‌కు ఘన నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అందించిన సుపరిపాలనను, ఆయన తీసుకొచ్చిన సంస్కరణలను నేతలు గుర్తు చేసుకున్నారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన దాతలను నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న మహిళకు ఫించన్ అందజేత



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన భావన బుజ్జమ్మ అనారోగ్యంతో భాధ పడుతు నెల్లూరు నగరం లోని నారాయణ హాస్పిటల్ ఐసీయూ నందు చికిత్స పొందుతున్న మహిళకు (ఐడి:109163151) పెన్షన్ అందజేసిన బోగోలు మండలం నాగులవరం గ్రామ నాయకులు గణేశం రమేష్ రెడ్డి (కావలి ఏఎంసి సభ్యులు), టిడిపి మహిళా నాయకురాలు కంచర్ల మాధవి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరెడ్డి వెంకటమ్మ పార్థివ దేహానికి నివాళి : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కిసాన్ నగర్‌లో వైఎస్ఆర్సిపి 3వ డివిజన్ ఇన్‌చార్జ్ అక్కేలరెడ్డి నారాయణరెడ్డి అమ్మమ్మ పోరెడ్డి వెంకటమ్మ వయోభారంతో కన్నుమూయడంతో వెంకటమ్మ పార్థివ దేహానికి మంగళవారం వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరెడ్డి వెంకటమ్మ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## దివంగత నేత వైయస్సార్‌కి ఘన నివాళులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల కో ఆప్షన్స్ సభ్యులు సయ్యద్ సందాని బాషాల ఆధ్వర్యంలో పూలమాలవేసి అమర్ రహే హై అంటూ నినాదం చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### మరుపూరులో టేకు చెట్ల అక్రమ నరికవేతపై

# నష్టపోయిన రాజేశ్వరమ్మకు బలిజ సంఘాల మద్దతు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలం మరుపూరు గ్రామంలో కందికట్ల రాజేశ్వరికి చెందిన సొంత భూమిలో ఉన్న 100 టేకు చెట్లను అక్రమంగా నరికి దొంగతనంగా తీసుకెళ్లిన వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలని  అంత వరకు తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. జిల్లా బలిజ సంఘం నాయకులు కత్తిర మల్లి సిరి శ్రీనివాసలు నాగిశెట్టి మురళీ బృందం. తమ ఆడపడుచు బీజేపీ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి  రాజేశ్వరి ఆమె భర్త సీనియర్ కార్డియాలాజిస్ట్ అంజనీ కుమార్ కుటుంబానికి చెందిన వంద టేకు చేట్లను అటవీ శాఖ అనుమతి లేకుండా నరికి తీసుకెళ్లడం ఏమిటని వారు ప్రశ్నంచారు.పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో బాధితులు పిర్యాదు చేస్తే ఇప్పటి వరకు కేసునమోదు చేయకపోవడం ఏమిటని నిలదీశారు. అలాగే లక్షలు విలువ చేసే చెట్లు నరికి దొంగతనంగా ఎత్తుకుపోతే పోలీసుకు పిర్యాదు చేసిన కేసు నమోదు చేయలేదు. స్టలం పత్రాలు పోలీసులు అడగడం ఏమిటనీ నేతలందరూ మండి పడ్డారు. టేకు చేట్లుకొట్టాలంటే అటవీ శాఖ అనుమతి తప్పని సరి. పోలీస్ వారు ఆదిశగా దర్యాప్తు చేయకుండా వ్యవహరించడం వెనుక ఎవరు ఉన్నారని వారు ప్రశ్నించారు. ఇందులో ఎవరు ఉన్న తప్పించుకోలేరని పేర్కొన్నారు.



### బుధవారం తోట పరిశీలన.?

మరుపూరు గ్రామంలో జరిగిన టేకు చెట్లు నరికి వేసిన తోటను పరిశీలిస్తామని తెలిపారు. చలో అమరావతికి కూడా సిద్ధం పోలీసుల తీరు మారకపోతే.. త్వరలో చలో అమరావతి.. జరిగిన సంఘటనకు బాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే చలో అమరావతి కార్యక్రమం చేపడతామని, ఇప్పటికే ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి జిల్లా అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# కూటమిప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్రధారి పవన్‌కళ్యాణ్



- ఘనంగా జన్మదినోత్సవం
- కోలాహలంగా కేక్‌కటింగ్
- 150మంది రోగులకు దుప్పట్లు పంపిణీ : జనసేన నేత నలిశెట్టిశ్రీధర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ఏర్పాటులో, కూటమి ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకపాత్రధారి జనసేన వ్యవస్థాపకులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులో శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘనంగా, కోలాహలంగా పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. దిక్కులుపిక్కటిల్లేలా బాణాసంచా కాల్చారు. స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో 150మంది రోగులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్‌లు, బిస్కెట్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్థానిక జనసేన కార్యలయంలో పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. పవన్‌కళ్యాణ్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని, ప్రజాసేవలో తరలించాలని, మరింతగా రాజకీయపురోగతి సాధించాలని, ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని శ్రీధర్, బిజెపి,తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈసందర్భంగా నలిశెట్టి శ్రీధర్ ప్రసంగిస్తూ నేడు రాష్ట్రంలో ప్రజలు ఎంతో సంతోషంగా జీవించే విధంగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వ ఏర్పాటులో పవన్‌కళ్యాణ్ కృషి అనిర్వచనీయమన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు, పారదర్శకపాలన, గ్రామీణాభివృద్ధిని ఆకాంక్షించే పవన్‌కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా గ్రామాలకు మౌళికవసతులు కల్పించడంలో అత్యంత శ్రద్ధతో దృష్టి సారించి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సినీహీరోగా, పవర్‌స్టార్‌గా అశేషప్రజాదరణ పొందిన పవన్‌కళ్యాణ్ ప్రజాజీవితంలో రాజకీయనేతగా, ఉపముఖ్యమంత్రిగా కూడా అశేషప్రజాదరణ పొందుతున్నారని శ్రీధర్ పేర్కొన్నారు. ఆయన రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సేవలు అమోఘమని నలిశెట్టి తెలిపారు. అన్నివర్గాల ప్రజల ఆదరణ, మన్ననలు పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల, సంగం, మర్రిపాడు మండలాల్లో కూడా పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు మున్నా సంతోష్‌కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర : మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన సాగించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలందించిన ఘనత వైఎస్ఆర్ దేనన్నారు. దేశంలో ప్రజాభిమానం పొందిన ఏకైక వ్యక్తి రాజశేఖర్రెడ్డన్నారు. రాజశేఖర్రెడ్డికి, చంద్రబాబుకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అన్యాయాలను ప్రశ్నిస్తే దాడులు చేయడం, కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. 2029లో మరలా వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. రాష్ట్రంలో మల్ల సంక్షేమ పథకాలు నడవాలన్న జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ మోడీ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, వైసీపీ నాయకులు గౌస్ మొహిద్దీన్, దస్తగిరి అహ్మద్, పంషీర్, అక్కి భాస్కర్‌రెడ్డి, ఎంఏ సలీం, కల్లూరి రమణారెడ్డి శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, గానుగపెంట శ్రీనివాసలరెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షులు బాలిపోయిన శ్రీనివాసులు కృష్ణ మాజీ సర్పంచ్ వల్లపు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జగనన్న లే అవుట్ కు సంబంధించి అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వెంటనే జిల్లా కలెక్టర్ పాలనాపరమైన చర్య చేపట్టాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన లే అవుట్ ను పరిశీలించారు. అధికారులు తప్పుడు నివేదికలు న్యాయస్థానంలో సమర్పించి కాంట్రాక్టర్ కు బిల్లులు వచ్చే విధంగా సహకారం ఇచ్చినట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శించారు. లక్షల రూపాయలు నిధులు ఏ విధంగా డ్రా చేశారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అదేవిధంగా కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని క్రిమినల్ కేసు కూడా నమోదు చేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్,



ఎంపీడీవో నాగమణి, తహసిల్దార్ స్వప్న, అన్ని గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో వీబీఆర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, టిడిపి రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నేత గనుకుల కిషోర్ తదితరులతో కలిసి వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక గోమతి నగర్ నందుగల జనసేన కార్యాలయంలో జరిగిన వేడుకలకు విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులతో కలిసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన రక్తదాన శిబిరంలో విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని రక్తదాతలను అభినందించారు. నేటి యువతకు పవన్ కళ్యాణ్ దిక్సూచిగా నిలుస్తారన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో సేవలందిస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో పవన్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మిత్రపక్షంలో ఉన్న తనదైన శైలిలో తప్పులను ఎత్తిచూపుతూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పందింటి సుబ్బయ్య జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ సంఘాల జేఏసీతో పాటు పలువురు దళిత నేతలు, కార్యకర్తలు పందింటి సుబ్బయ్య మాదిగను ఘనంగా సత్కరించారు. అభిమానుల మధ్య ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో పాటు దళిత వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి పందింటి సుబ్బన్న చేసిన పోరాటం మరువలేనిదన్నారు. గత 30ఏళ్లుగా అనేక ఉద్యమాలను పందింటి సుబ్బయ్య జిల్లాలో ముందుండి నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సేవాసమితి అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, న్యాయవాది బద్దెపూడి రవీంద్ర, కుడుముల సుబ్బారావు, డేగ రాఘవేంద్ర, పల్లావుల శ్రీనివాసులు, బిజెపి నేత బి. శ్రీనివాసులు, ఆనందరావు, తాటిపర్తి రఘు కువ్వారపు నాగేశ్వరరావు, పల్లాల శ్రీనివాసులు, జేఏసీ నేతలు శేఖర్, పలిగిలి చిన్నయ్య, డేనియల్, రియాజ్, కామయ్య, దాసు, సాల్మన్, ఆములూరు కృష్ణయ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్నివర్గాల అభ్యున్నతి, సంక్షేమం, పేదలను ఆదుకునేలా అనేక వినూత్న, అనూహ్య సంక్షుమపథకాల రూపశిల్పి, ప్రజలబంధు, అందరిమదిలో చిరస్మరణీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అని ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేవాలమేరకు మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద వైఎస్‌ఆర్ 16వవర్ధంతి వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డి తదితరులు ప్రసంగించారు. రాజశేఖర్‌రెడ్డి పేదల సంక్షేమం లక్ష్యంగా పేదలందరికీ కార్పోరేట్ హాస్పిటల్స్‌లో నాణ్యమైన వైద్య సేవలందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని, పేదల పిల్లలకు కార్పోరేట్‌విద్య అందించేలా ఫీజ్ రీయంబర్స్‌మెంట్, రోగులను హాస్పిటల్స్‌కు తరలించేందుకు 108, 104 అంబులెన్స్ వాహనాలు ప్రవేశపెట్టారని, ఇందిరమ్మపథకం ద్వారా పెద్దఎత్తున పేదలకు గృహనిర్మాణాలు చేపట్టారని, గ్రామాలకు మౌళిక వసతులు కల్పించారని, సాగునీరు సమృద్ధిగా అందించేలా జలయజ్ఞం కార్యక్రమం అమలుచేశారని, రైతులకు రుణమాఫీ చేశారని, మహిళలకు ఇతోధికంగా వడ్డీలేని రుణాలిచ్చారని ఆదిశేషయ్య, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్ రెడ్డిలు వివరించి ఆయన అన్నివర్గాల ప్రజల ఆదరణపొందారని, ఆయన మృతిచెందినా అందరి మదిలో చిరస్మరణీయుడుగా ఉన్నారని వారు



పేర్కొన్నారు. వైఎస్‌ఆర్ పాలన రామరాజ్యాన్ని తలపించిందని, అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండేవారని వారు తెలిపారు. వైఎస్‌ఆర్ స్ఫూర్తితోనే ఆయన తనయుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగించారని, అనేకానేక సంక్షేమ పథకాలు అమలుచేశారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నాగ సుబ్రహ్మణ్యంరెడ్డి, తోడేటి మణి, చిల్లూరు వెంకటేవ్వర్లు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, బంకా వెంకటేశ్వర్లురెడ్డి, జమ్రు, కోర్శిపాటి వెంకట్రామిరెడ్డి, అంఁడ్రా సుబ్బారెడ్డి, తోడేటి అశోక్, ఖాజావలి, మీరామొహిద్దీన్, కృపాకర్, కల్పన, పర్విన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రేరియన్‌లేని ఆత్మకూరు గ్రంధాలయం

**15 సంవత్సరాలుగా ఇన్‌చార్జ్‌తోనే**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా గ్రంధాలయసంస్థ శాఖా గ్రంధాలయం ఒకటిన్నర దశాబ్దకాలంగా లైబ్రేరియన్ లేకుండానే ఇన్‌చార్జ్‌తోనే కొనసాగిస్తున్నారు. 2009లో ఇక్కడ లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న ఏ.గోవిందరెడ్డి రిటైర్ అయ్యారు. నాటినుండి ఓంకారం శ్రీనివాసరాజు అనే లైబ్రేరియన్ మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేటల్లో రెగ్యులర్ లైబ్రేరియన్‌గా, ఆత్మకూరు గ్రంధాలయ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. రెవిన్యూడి విజన్‌కేంద్రం, నియోజకవర్గకేంద్రం, వివిద శాఖల డివిజన్‌కేంద్రంగా, మండల కేంద్రంగా కొనసాగుతున్న ఆత్మకూరులో గ్రంధాలయానికి గ్రంధబాంఢాగారి లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిలువెత్తుసాక్ష్యంగా ఉంది. దశాబ్దాలతరబడి ఆత్మకూరు గ్రంధాలయానికి స్వంత భవనం లేకుండా అద్దెభవనం కొనసాగుతుండగా నాలుగేళ్ళక్రితం స్థానిక ఇందిరాగాంధీమహిళామండలి భవనాన్ని ఆభవ నిర్వాహకులు గ్రంధాలయానికి అప్పగించారు. అయితే లైబ్రేరియన్ మాత్రం ఇన్‌చార్జ్‌గా శ్రీనివాసరాజును కొనసాగిస్తున్నారు. శ్రీనివాసరాజు విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుంటారు. కానీ ఆయనను ఆత్మకూరుకు బదిలీచేయాలని పలువురు కోరుతుండగా ఆత్మకూరు గ్రంధాలయం బిక్యాటగిరిలో ఉందంటున్నారు. డివిజన్ కేంద్రంగా అనేక కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటుపరంగా దాదాపు 30 విద్యాసంస్థలు, అదీగాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, గురుకుల తదితర ప్రత్యేక విద్యాసంస్థలుండగా ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏ క్యాటగిరిగా మార్చకపోవడం విశేషం. అదీగాక ఆత్మకూరు గ్రంధాలయంలో వేలకొద్ది అన్ని రకాలు పుస్తకాలున్నాయి. అన్నివర్గాలకు అవసరమైన అన్ని పుస్తకాలున్నాయి. జిల్లాలో దాదాపు 50శాతం లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అటు ప్రభుత్వం, ఇటు జిల్లా గ్రంధాలయసంస్థ లేదా ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏగ్రేడ్‌గా మార్చాలని, రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# విడుదల కాని సబ్సిడీలు.. అందని రుణాలు

**8నెలలుగా లబ్ధిదారుల ఎదురుచూపులు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీలో, ఆత్మకూరు మండలంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఇతర కార్పోరేషన్లు ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారి జీవనోపాధికోసం సబ్సిడితో రుణాలు మంజూరుచేసేలా ప్రభుత్వం నిర్ణయించగా అనేకమంది దరఖాస్తులు చేసుకోగా ప్రభుత్వం నుండి సబ్సిడి విడుదల కానందున ఎంపికైన వారికి ఈనాటికీ రుణాలు అందలేదు. ఈఏడాది జనవరిలో అధికసంఖ్యలో స్వయం ఉపాధికోరే యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో అన్ని ధృవీకరణలతో దరఖాస్తులు చేయగా వారికి ఇంటర్వ్యూలు కూడా నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన కార్పోరేషన్‌వారీగా లక్ష్యంమేరకు ఈ దరఖాస్తుదారులనుండి ఎంపికచేసి ఆయా బ్యాంకులకు పంపారు. అయితే ప్రభుత్వం నుండి బ్యాంకులకు సబ్సిడి నిధులు విడుదల కాలేదు. దాంతో బ్యాంకర్లు రుణాలను లబ్ధిదారులకు మంజూరుచేయడం లేదు. ప్రభుత్వం నిర్దేశించిన రుణం మొత్తంలో 50శాతం సబ్సిడిగా విడుదలచేయాల్సి ఉంది. కానీ ఎనిమిదినెలలు గడిచినా ఇంకా ప్రభుత్వం నుండి బ్యాంకులకు సబ్సిడి నిధులు విడుదల కాలేదు. ఆత్మకూరు మండలంలో 46మందికి 50శాతం సబ్సిడితో బ్యాంకులనుండి రుణాలు పొందేందుకు ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించి ఆదేవాలివ్వగా అధికారులు దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపికచేశారు. ఆత్మకూరు రూరల్ మండలంలో 3రకాలుగా 2లక్షలు నుండి 5లక్షలవరకు ఈరుణాలుంటాయని, బిసి కార్పోరేషన్‌ద్వారా 30మందికి, బ్రాహ్మణకార్పోరేషన్‌ద్వారా ఒక్కరికి, రెడ్డికార్పోరేషన్ ద్వారా ముగ్గురికి, ఇబిసి కార్పోరేషన్ ద్వారా ఇద్దరికి, కమ్మకార్పోరేషన్ ద్వారా ఇద్దరికి, ఆర్యవైశ్యకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి, చంద్రన్న స్వయంఉపాధి పథకంద్వారా కాపులు 5మందికి, జనరిక్‌మందులషాపు ఏర్పాటుకు కమ్మకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి, ఆర్యవైశ్యకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి సబ్సిడితో బ్యాంకులనుండి రుణాలు మంజూరవుతాయని ప్రభుత్వం నుండి ఆదేశాలందాయి. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో బిసికార్పోరేషన్ ద్వారా 41మందికి, కాపు కార్పోరేషన్ ద్వారా నలుగురికి, ఆర్యవైశ్యకార్పోరేషన్‌ద్వారా ఒక్కరికి, క్షత్రియకార్పోరేషన్ ద్వారా ఒక్కరికి మొత్తం 47మందికి రుణలిచ్చేలా ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించారు. ఆమేరకు మండలంలో ఎండివో, మున్సిపాలిటీలో కమీషనర్‌లు అన్నిబ్యాంకుల ప్రతినిధులతో అభ్యర్ధులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపికచేసి ఆయా బ్యాంకులకు వారి దరఖాస్తులను పంపారు. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు సబ్సిడిని విడుదల చేయనందున నెలలతరబడి జాప్యం జరుగుతుండగా రుణాలకు ఎంపికైన వారు ఆతృతగా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇంకా జాప్యం జరుగుతుందా లేక గతంలోలాగా రద్దవుతాయా అని వారంతా చర్చించుకుంటున్నారు. గతంలో తెలుగుదేశం హయాంలో ఇలాగే కార్పోరేషన్‌లద్వారా సబ్సిడి రుణాలకు దరఖాస్తులు, ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపికచేయగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చి ఆరుణాలన్నింటిని రద్దుచేశారు. ఇక ఐదేళ్ళు కార్పోరేషన్‌రునాల ఊసే లేదు. కాగా ఈదపా తెలుగుదేశం ప్రభుత్వం రావడం, కార్పోరేషన్‌రుణాలు పునరుద్ధరించడం, ఆమేరకు దరఖాస్తులు, ఇంటర్వ్యూలు, ఎంపికల ప్రక్రియ పూర్తికాగా ప్రభుత్వం సబ్సిడి విడుదల చేయనందున రుణాల మంజూరు నిలిచిపోయిఉంది. ప్రభుత్వం వెంటనే పరిశీలించి సబ్సిడి విడుదల చేయాలని లబ్దిదారులుగా ఎంపికైనవారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## తప్పిపోయిన 14సంవత్సరాల బాలుడు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంకు చెందిన పుల్లా మోహన్ నాగవెంకట్(14)అనే బాలుడు మంగళవారం ఉదయం 4గంటలనుండి కన్పించడం లేదని, వెతికినా కన్పించలేదని ఆబాలుడి తండ్రి ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎలాంటి కారణాలు లేవని, ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని ఆయన తెలిపారు. బాలుడు తెలుపురంగుఫ్యాంట్, నలుపురంగు టీషర్ట్ ధరించి ఉన్నాడని, తలకు తెలుపురంగు క్యాప్ పెట్టుకుని ఉన్నాడని, ఎవరికైన ఆచూకి తెలిస్తే సమాచారమివ్వాలని కోరారు. స్థానిక ఎస్‌ఐకు 9440796390, తనకు 9849597974 నెంబర్ల ద్వారా తెలియజేయాలని ప్రసాద్ కోరారు.

## మహిళకు అందరి అన్నదాతసుఖీభవ నిధులు

● ఆన్‌లైన్‌లో మృతిచెందినట్లు నమోదు ● తహశిల్దారుకు వినతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంకు చెందిన మామిళ్ళ పెంచలమ్మకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన అన్నదాత సుఖీభవ నిధులు అందలేదు. పిఎం కిసాన్‌యోజన నిధులు 2వేలు మాత్రం తన ఖాతాలో జమకాగా అన్నదాతసుఖీభవ నిధులు జమకాలేదు. ఈవిషయమై ఆమె సచివాలయంలో, సంబంధిత అధికా రుల వద్దకెళ్ళి తనకు అన్నదాతసుఖీభవ నిధులు రాలేదని పేర్కొనగా వారు పరిశీలించి ఆన్‌లైన్‌లో ఆమె మృతిచెందినట్లుగా నమోదై ఉందని తెలిపారు. అవాక్కయిన పెంచలమ్మ లబోదిబోమంటూ తాను బ్రతికే ఉన్నాను మహాప్రభో వెంటనే ఈవివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రాధేయపడింది. అయినా ఫలితం లేకపోయింది. దాంతో ఆమె మంగళ వారం ఆత్మకూరు తహశిల్దారు పి.పద్మజాకుమారికి ఒక వినతిపత్రం అందజేశారు. తాను జీవించే ఉండగా ఆన్‌లైన్‌లో మృతిచెందినట్లుగా నమోదు కావడం, దాంతో తనకు అన్నదాతసుఖీభవ నిధులు అందక పోవడం అత్యంత విచారకరమని బాధితులురాలు వాపోతూ వివరించింది. ఈవిషయమై తగు చర్యలు తీసుకోవాలని, తనకు అన్నదాత సుఖీభవ నిధులు అందేలా చూడాలని పెంచలమ్మ తహశిల్దారు పద్మజాకుమారికి విన్నవించారు.

## దివంగత నేత డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వైఎస్‌ఆర్సిపి ఆధ్వర్యంలో మంగళ వారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా అక్కడనుండి వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు బయలుదేరి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దగ్గర ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన ఎనలేని సేవలను ఈరోజు ప్రజల గుండెల్లో నిలిచిపోయినాయని, అదేవిధంగా తనయుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి కూడా తన పరిపాలన కొనసాగించడం నిరంతరం ప్రజల శ్రేయస్సుకోసం అహిర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్నులు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించండి

## మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత : కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిల నేతృత్వంలో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అనూహ్యమైన అభివృద్ధి పనుల నిర్వహణ కోసం అవసరమైన నిధులను పన్నుల ద్వారా మాత్రమే సమీకరించగలమని, ప్రజలందరూ తమకు సంబంధించిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములుగా సహకరించాలని కమిషనర్ వైఓ నందన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్ల నిర్మాణాలు, డ్రైన్ కాలువలు, డివైడర్ల ఏర్పాట్లు, మొక్కల పెంపకం, విద్యుత్ వీధి దీపాలు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, పార్కుల నిర్వహణ తదితర ప్రజాప్రయోజన కార్యక్రమాలను నిర్వహిస్తూ, వాటి నిర్వహణ పనులను కార్పొరేషన్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా చేపడుతున్నామని తెలిపారు. ప్రజా ప్రయోజన కార్యక్రమాలు, నగరాభివృద్ధి పనులను నిరంతరం నిర్వహించేందుకు ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు.

### కార్పొరేషన్ నిధులను మౌలిక వసతుల కల్పనకు మాత్రమే కేటాయిస్తాం

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు, నగరాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ కార్పొరేషన్ నిధులను వినియోగించనున్నామని, ఇకనుంచి ఇతర కార్యక్రమాలకు సంబంధించిన దుబారా ఖర్చులను పూర్తిస్థాయిలో తగ్గించి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను మాత్రమే చేపట్టనున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పండుగలు, ఇతర సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కోట్ల రూపాయల మేరకు నిధులను వెచ్చించడంతో పాటుగా కార్పొరేషన్ కార్మికుల సేవలను కూడా అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు.



సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**

# ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలతో సందడిగా వీఎస్‌యూ





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ప్రాంగణం మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా అధ్యాపకుల కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించారు. షాట్‌పుట్, మ్యూజికల్ బాల్, షార్ట్ రన్, డిస్క్ త్రో, త్రో బాల్, చెస్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కె.సునీత మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాల బోధకులే కాకుండా, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణ శిల్పులు. ఈ తరహా క్రీడా కార్యక్రమాలు ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక ఆరోగ్యాన్ని కాపాడటంలో మానసిక ఉల్లాసాన్ని అందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. విద్యార్థులకు ఆదర్శంగా నిలిచేలా ఉపాధ్యాయులు సక్రియంగా పాల్గొనడం విశేషమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, అధ్యాపకులు, అధికారులు పాల్గొని ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.

## దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** దివంగత మహానేత డా వై.యస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ వైయస్ఆర్ విగ్రహం నందు మహానేత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ  నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు నెల్లూరు రూరల్ నియోజకవర్గం మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు సరికావు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన సమాధానం చెప్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు దేవరకొండ శ్రీను తెలిపారు. ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వర్ధంతి రోజు మరణించిన నేత చేసిన సేవలను గుర్తు చేసుకోవచ్చని, కానీ రాజకీయ రంగంలో వింత గా ప్రవర్తించడం చేస్తే కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేరు ప్రస్తావించడం వైసీపీ నాయకుల అలవాటు అయిందని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేక మందికి జీవనదానం చేశారు. ఆ సేవలను గుర్తుచేసుకోవడంలో తప్పులేదు. కానీ మా ఎమ్మెల్యే కలలో వస్తున్నట్టు, వర్ధంతి సభలో కూడా పేరు తలపెట్టకుండా మాట్లాడలేకపోవడం విచిత్రం అని అన్నారు. వైసీపీ నేతలు గంధం ప్రసన్న ఆంజనేయులు, కామరాజు, పరుసుమాలిలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రసన్న ఆంజనేయులు లెక్చరర్‌లా పాఠాలు చెబుతున్నాడని, కానీ నీతులు చెప్పే ముందు నువ్వు మాజీ కౌన్సిలర్ అని గర్వపడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కొత్తగా నిర్వచించకండి అంటూ విమర్శించారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే స్వేచ్ఛ ఉంది, కానీ అది ఇతరులను అవమానించేలా ఉండకూడదని తెలిపారు చేశారు. ప్రతాప్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు జరిగాయని, అప్పట్లో నోరు మెదపని మీరంతా ఇప్పుడు ఎందుకు బిగ్గరగా మాట్లాడుతున్నారు? అని ప్రశ్నించారు. దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య, ఐఓసి పెట్రోల్ బంక్ సంఘటన, మహేష్‌పై దాడి వంటి అన్యాయాలపై వైసీపీ నేతలు అప్పట్లో మౌనంగా ఉన్నారని, ఇప్పుడు మాత్రం రాజకీయ లబ్ధి కోసం కావలి ఎమ్మెల్యే పేరుని లాగుతున్నారని ఆరోపించారు. కేసులకు భయపడి పారిపోయిన వ్యక్తి ప్రతాప్ రెడ్డి అని, ఇప్పుడు నీతి నిజాయితీ గురించి ఉపన్యాసాలు ఇవ్వడానికి అర్హత లేదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే అయినా, ప్రైవేటు ఆస్తుల మీద అక్రమాలు చేసిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. చిరంజీవి రాజకీయ భిక్ష పెట్టకపోతే ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి రాజకీయాల్లో ఉండేవాడు కాదని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ చేతనే వంగవీటి రంగా హత్య జరిగిందని చెప్పడం అవాస్తవమన్నారు. నిజంగా అలా ఉంటే, రంగా కుమారుడు ఈ రోజు మా నేతలతో కలిసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు కాదని ఆయన తెలిపారు. కాపు కులాన్ని, ఇతర కులాలను అవమానిస్తూ రాజకీయాలు చేయడం వైసీపీకి అలవాటన్నారు. ఎమ్మెల్యే నిజాయితీతో వ్యాపారాలు చేసి, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. అలాంటి నేతను కులం, మతం పేరుతో దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే మేము ఊరుకోమని హెచ్చరించారు. మా ఎమ్మెల్యే గురించి ఎవరైనా తప్పుడు మాటలు మాట్లాడితే కఠినంగా సమాధానం ఇస్తామన్నారు. కులం కార్డు, మతం కార్డు, ప్రాంతం కార్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకోరన్నారు.కావలి ప్రజలు ప్రతీ విషయం గమనిస్తున్నారని అన్నారు.

## ఐజీఆర్ఎస్ అసెస్మెంట్ పరిశీలించండి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఐ.జి.ఆర్.ఎస్ అసెస్మెంట్ లను క్రమం తప్పకుండా పరిశీలించి ఆన్లైన్లోనే పూర్తిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ.నందన్ సూచించారు.  మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ని సమావేశా మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులు, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ నందన్ మాట్లాడుతూ  అడ్మిన్ కార్యదర్శుల లాగిన్‌లలో ఉన్న సర్వీస్ రిక్వెస్ట్ లను వేగవంతంగా క్లియర్ చేసి ప్రజలకు అందించాల్సిన పౌర సేవలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలోనే మున్సిపల్ శాఖ రికార్డులలో స్థల యజమాని పేరు బదలాయింపు జరిగే నూతన విధానం అయిన ఆటోమ్యుటేషన్ పై వివిధ రకాల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసుబాబు, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణ చైతన్య, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సమద్, రెవెన్యూ సూపర్ ఇంటెండెంట్ చినబాబు, ఇన్స్పెక్టర్‌లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.